ఖర్చు తప్పితే వేటు తప్పదు!

- ప్రతి పైసాకు లెక్క తప్పనిసరి
- ఫలితాల తర్వాతే అసలు పరీక్ష

మంథని ఫిబ్రవరి 13(వుదయం ప్రతినిధి): మంథని మున్సిపల్ ఎన్నికల ఫలితాలతో గెలిచిన అభ్యర్థులు సంబరాల్లో మునిగితేలుతున్న వేళ, మరో కీలక దశ మొదలైంది ఎన్నికల ఖర్చుల పరిశీలన. ఎన్నికల్లో పోటీ చేసిన ప్రతి అభ్యర్థి, ముఖ్యంగా గెలిచిన వారు, ఇప్పుడు ఎన్నికల వ్యయ లెక్కల పరీక్షను ఎదుర్కొనాల్సి ఉంది. ఎన్నికల సంఘం (SEC/ECI మార్గదర్శకాలు) ప్రకారం అభ్యర్థులు నిర్ణయించిన గరిష్ట వ్యయ పరిమితిలోనే ఖర్చు చేయాలి. ప్రచారం సమయంలో చేసిన ప్రతి ఖర్చుకు ఆధారాలు సమర్పించడం తప్పనిసరి. గెలిచిన వారికే ఎక్కువ బాధ్యత గెలిచిన అభ్యర్థులపై ప్రత్యేక దృష్టి ఉండనుంది. కారణం గెలుపు తర్వాత ఖర్చులపై ప్రత్యర్థులు అభ్యంతరాలు వ్యక్తం చేసే అవకాశం ఉంటుంది. సోషల్ మీడియా ప్రచారం, ఫ్లెక్సీలు, వాహనాలు, సమావేశాల ఖర్చులను తన ఎన్నికల ఖర్చులో చూపించాల్సి ఉంటుంది. ఏమి సమర్పించాలి? గెలిచిన అభ్యర్థులు సహా అందరూ, ప్రత్యేక బ్యాంక్ ఖాతా స్టేట్మెంట్, రోజువారి ఖర్చుల రిజిస్టర్, బిల్లులు, వోచర్లు, ప్రచార వాహనాల వివరాలు, సోషల్ మీడియా అడ్వర్టైజ్మెంట్ ఖర్చులు, నిర్దిష్ట గడువులోగా సమర్పించాలి. పరిమితి మించితే ఏమవుతుంది? న్యాయ నిపుణుల సలహా ప్రకారం వ్యాయాపరిమితి మించిందని నిర్ధారణ అయితే లేదా ఖర్చుల వివరాలు దాచినట్లు తేలితే ఎన్నికల కమిషన్ చర్యలు తీసుకునే అవకాశం ఉంది. తెలంగాణ ఎన్నికల కమిషన్ తీవ్ర ఉల్లంఘనగా పరిగణిస్తే ఎన్నిక రద్దు చేసే ప్రక్రియకు దారి తీసే అవకాశం ఉంటుంది, భవిష్యత్ ఎన్నికల్లో అనర్హత జరిమానా లేదా ఇతర చట్టపరమైన చర్యలు తీసుకునే అవకాశం ఉందని విశ్లేషకులు చెబుతున్నారు. పోలింగ్, కౌంటింగ్ ముగిశాకే ఎన్నిక పూర్తవదు. ఖర్చుల పరిశీలన పూర్తి అయిన తర్వాతే ఎన్నికల ప్రక్రియ పూర్తయిందని భావిస్తారు. మంథని మున్సిపల్ ఎన్నికల్లో గెలిచిన వారికీ ఇప్పుడు కొత్త సవాలు ముందుంది, ప్రతి పైసాకు లెక్క చెప్పాలి. ఖర్చు పరిమితి కచ్చితంగా పాటించాలి. గెలుపు ఒక దశ మాత్రమే. వ్యయ లెక్కల సమర్పణ తప్పనిసరి, అని ఎన్నికల వర్గాలు స్పష్టం చేస్తున్నాయి. మంథని మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేసిన ప్రతి అభ్యర్థి, ప్రత్యేకంగా గెలిచిన వారు, ఇప్పుడు చట్టపరమైన పారదర్శకతను నిరూపించాల్సిన సమయం ఆసన్నమైంది.

మంథనిలో 'శ్రీలత' ప్రభంజనం

- 6వ వార్డులో రికార్డు స్థాయి మెజార్టీ
- ప్రధాన పార్టీలను వెనక్కి నెట్టి 'స్వతంత్ర' గర్జన..
- 474 ఓట్ల ఆధిక్యంతో సంచలన విజయం

మంథని, ఫిబ్రవరి 13: మంథని మున్సిపల్ ఎన్నికల ఫలితాల్లో 6వ వార్డు (బోయిన్ పేట) ఫలితం సరికొత్త చరిత్రను లిఖించింది. పట్టణమంతా ప్రధాన పార్టీల హోరాహోరీ పోరు సాగినా, బోయిన్ పేట ఓటర్లు మాత్రం స్వతంత్ర అభ్యర్థి వైపు ఏకపక్షంగా మొగ్గు చూపారు. ఈ వార్డులో స్వతంత్ర అభ్యర్థిగా బరిలోకి దిగిన పోతరబోయిన శ్రీలతక్రాంతి తన సమీప ప్రత్యర్థులపై ఏకంగా 474 ఓట్ల భారీ మెజార్టీతో ఘనవిజయం సాధించి, మున్సిపాలిటీలోనే టాపర్‌గా నిలిచారు. న్సిపాలిటీలోని మిగిలిన 12 వార్డుల్లో గెలిచిన అభ్యర్థుల మెజార్టీలు తక్కువగా ఉండగా, శ్రీలతక్రాంతి సాధించిన 474 ఓట్ల ఆధిక్యం అత్యధికం కావడం విశేషం. 6వ వార్డులో ప్రధాన పార్టీలైన కాంగ్రెస్, బిఆర్ఎస్ (దీ=నా) వ్యూహాలు ఫలించలేదు. అభ్యర్థి వ్యక్తిత్వానికి, బోయిన్ పేట ప్రజలతో ఉన్న మమేకానికి ఓటర్లు బ్రహ్మరథం పట్టారు. పోతరబోయిన శ్రీలతక్రాంతి విజయం ఖరారు కావడంతో బోయిన్ పేటలో సంబరాలు మిన్నంటాయి. కార్యకర్తలు, మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీలతక్రాంతి మాట్లాడుతూ.. "ఈ విజయం బోయిన్ పేట ప్రజలది. పార్టీల కంటే నాపై నమ్మకం ఉంచి, అత్యధిక మెజార్టీతో గెలిపించినందుకు వార్డు ప్రజలకు రుణపడి ఉంటాను. అభివృద్ధిలో 6వ వార్డును ఆదర్శంగా తీర్చిదిద్దుతాను" అని ప్రకటించారు.

కాంగ్రెస్ ప్రభంజనంలోనూ 'ఒకే ఒక్కడు'.

- మంథనిలో మాచిడి రాజు గౌడ్ ఘనవిజయం
- 3వ వార్డులో నిలిచిన 'గులాబీ' జెండా..
- విజేతను అభినందించిన పుట్ట మధూకర్

మంథని, ఫిబ్రవరి 13(వుదయం ప్రతినిధి): మంథని మున్సిపల్ ఎన్నికల ఫలితాల్లో అధికార కాంగ్రెస్ పార్టీ ఏకపక్షంగా దూసుకుపోయినప్పటికీ, బీఆర్ఎస్ పార్టీ తరపున మాచిడి రాజు గౌడ్ అజేయుడిగా నిలిచి తన ఉనికిని చాటుకున్నారు. పట్టణమంతా 'హస్తం' గాలి బలంగా వీచిన తరుణంలోనూ, 3వ వార్డులో బీఆర్ఎస్ జెండాను ఎగురవేసి "ఒకే ఒక్కడు" అని నిరూపించుకున్నారు. 3వ వార్డులో ఫలితం చివరి వరకు ఉత్కంఠగా సాగింది. కాంగ్రెస్ అభ్యర్థిపై కేవలం 43 ఓట్ల స్వల్ప మెజార్టీతో రాజు గౌడ్ విజయం సాధించారు. స్వల్ప మెజార్టీ అయినప్పటికీ, నియోజకవర్గమంతా కాంగ్రెస్ హవా నడుస్తున్న సమయంలో బీఆర్ఎస్ నుంచి గెలుపొందడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. రాజు గౌడ్ తన వ్యక్తిగత ఇమేజ్, వార్డు ప్రజలతో ఉన్న నిరంతర సంబంధాల వల్లే ఈ విజయం సాధ్యమైందని విశ్లేషకులు భావిస్తున్నారు. రాజు గౌడ్ విజయం సాధించిన వెంటనే మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్, మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ పుట్ట శైలజ దంపతులు ఆయనను కలిసి శాలువాతో సన్మానించారు. ఈ కష్టకాలంలో పార్టీ ఉనికిని కాపాడి, ఒంటరి పోరాటంతో విజయం సాధించిన రాజు గౌడ్‌ను వారు ప్రత్యేకంగా అభినందించారు. విజయం అనంతరం మాచిడి రాజు గౌడ్ మాట్లాడుతూ.. "నాపై నమ్మకం ఉంచి గెలిపించిన 3వ వార్డు ప్రజలకు శిరస్సు వంచి నమస్కరిస్తున్నాను.

కాంగ్రెస్ గాలి వీస్తున్నా, వార్డు అభివృద్ధికి నేను చేసిన కృషిని గుర్తించి ఓటేశారు. కౌన్సిలర్‌గా ప్రజల సమస్యలపై నిరంతరం పోరాడుతాను" అని అన్నారు.

ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన

- ఘనంగా 2కె వాకథాన్ నిర్వహణ

ఖమ్మం, వుదయం బ్యూరో ఫిబ్రవరి 13: భారతీయ రిజర్వ్ బ్యాంక్ (RBI) మార్గదర్శకాల మేరకు నిర్వహిస్తున్న ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలు – 2026 లో భాగంగా, నేడు ఖమ్మం నగరంలో 2కె వాకథాన్‌ను విజయవంతంగా నిర్వహించారు. బ్యాంకింగ్ నిబంధనలు, ముఖ్యంగా ఖ్జ (కెవైసి) అప్‌డేట్స్ మరియు సైబర్ మోసాలపై ప్రజల్లో చైతన్యం తీసుకురావడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం జరిగింది. ఈ వాకథాన్‌లో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (UBI) డిజిఎం శ్రీ హనుమంత రెడ్డి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (SBI) ఆర్.ఎమ్ శ్రీ రాజశేఖర్, తెలంగాణ గ్రామీణ బ్యాంక్ (TGB) ఆర్.ఎమ్ శ్రీ ప్రసన్న కుమార్, ఖమ్మం లీడ్ జిల్లా మేనేజర్ (LDM) శ్రీ ఏ. రవి ప్రసాద్, డిపిఎం శ్రీ ఆంజనేయులు, మరియు వివిధ బ్యాంకుల ఏపీఎంలు (APMs), సిఎఫ్ఎల్ (CFL) కౌన్సిలర్లు, ఇతర బ్యాంకు సిబ్బంది మరియు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ వాకథాన్ స్థానిక ఎస్‌బిఐ జడ్పీ బ్రాంచ్ (SBI ZP Branch) వద్ద ప్రారంభమైంది. నగరంలోని పటేల్ స్టేడియం వద్ద ముగిసింది. సుమారు 120 మంది బ్యాంక్ ఉద్యోగులు మరియు ప్రజలు ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొని జయప్రదం చేశారు. ఈ సందర్భంగా బ్యాంకింగ్ అధికారులు మాట్లాడుతూ, పెరుగుతున్న డిజిటల్ లావాదేవీల నేపథ్యంలో ప్రజలు సైబర్ నేరగాళ్ల బారిన పడకుండా జాగ్రత్త వహించాలని, అనవసరమైన లింక్‌లను క్లిక్ చేయవద్దని మరియు తమ వ్యక్తిగత బ్యాంకింగ్ వివరాలను ఎవరికీ తెలపకూడదని సూచించారు.

పెంట మీది నారాయణకు నివాళులర్పించిన గాలి హర్షవర్ధన్ రెడ్డి

మరికల్ ఫిబ్రవరి 13(వుదయం ప్రతినిధి): మరికల్ మండల కేంద్రంలోని శుక్రవారం సీనియర్ నాయకుడు పెంట మీది నారాయణ 86 సంవత్సరాలు అనారోగ్యంతో మరణించిన వార్త విని గాలి హర్షవర్ధన్ రెడ్డి నివాళులర్పించారు ఆయన విలేకరులతో మాట్లాడుతూ పెంటమేని నారాయణ అంటే మరికల్ చౌరస్తాలో ఎక్కడున్నా ఏ గ్రామమైన అందరిని ఆప్యాయంగా పలకరించేవాడని అటువంటి వ్యక్తిని పోగొట్టుకున్నందుకు చాలా బాధాకరంగా ఉందని ఆయన అన్నారు ఆయనతో పాటు వివిధ గ్రామాల నుండి వివిధ రాజకీయ నాయకులు నివాళులు అర్పించారు ఈ కార్యక్రమంలో వివిధ పార్టీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

గద్వాల మున్సిపాలిటీలో భార్యాభర్తల గెలుపు జోరు

గద్వాల ఫిబ్రవరి 13 (వుదయం ప్రతినిధి): జోగులాంబ గద్వాల జిల్లా మున్సిపల్ ఎన్నికల ఫలితాల్లో ఒకే కుటుంబానికి చెందిన భార్యాభర్తలు కౌన్సిలర్లుగా ఎన్నికై రికార్డు సృష్టించారు. జిల్లా బీజేపీ అధ్యక్షులు రామాంజనేయులు, ఆయన సతీమణి, మున్సిపల్ మాజీ చైర్మన్ కృష్ణవేణి ఇద్దరూ బీజేపీ తరపున పోటీ చేసి ఘన విజయం సాధించారు. రామాంజనేయులు 19వ వార్డు నుంచి విజయం సాధించగా.. కృష్ణవేణి 26వ వార్డు నుంచి గెలుపొందారు. గతంలో మున్సిపల్ చైర్మన్గా పని చేసిన అనుభవం ఉన్న కృష్ణవేణి, జిల్లా అధ్యక్షుడిగా ఉన్న రామాంజనేయులు ఇద్దరూ ఒకేసారి కౌన్సిల్లో అడుగుపెడుతుండటంతో బీజేపీ శ్రేణుల్లో ఉత్సాహం నెలకొంది. వీరిద్దరి విజయం జిల్లా రాజకీయాల్లో ఇప్పుడు హాట్ టాపిక్గా మారింది.

చండూరులో ఆటో డ్రైవర్లకు స్థానిక ఎస్సై శివ కుమార్ కౌన్సిలింగ్

- పత్రాలు సక్రమంగా లేకుంటే కఠిన చర్యలు

చండూరు, ఫిబ్రవరి 13 (వుదయం విలేఖరి): నల్గొండ జిల్లా చండూరు మున్సిపల్ కేంద్రంలోని ఆటో యూనియన్ సభ్యులకు స్థానిక ఎస్సై శివ కుమార్ ప్రత్యేక కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి ఆటో డ్రైవర్ విధిగా వాహన పత్రాలను, ముఖ్యంగా ఇన్సూరెన్స్‌ను సక్రమంగా నిర్వహించాలని సూచించారు. ప్రమాదవశాత్తు ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు ఇన్సూరెన్స్ ఉంటేనే బీమా సొమ్ము అందుతుందని, తద్వారా డ్రైవర్ కుటుంబం రోడ్డున పడకుండా ఆర్థిక భరోసా ఉంటుందని ఆయన వివరించారు. వాహనానికి సంబంధించిన ఆర్‌సీ, డ్రైవింగ్ లైసెన్స్, ఫిట్‌నెస్ మరియు ఇన్సూరెన్స్ పత్రాలన్నీ సిద్ధం చేసుకోవడానికి పది రోజుల గడువు ఇస్తున్నామని, ఈ లోపు పత్రాలు సరిచేసుకోని పక్షంలో వాహనాలపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై హెచ్చరించారు. డ్రైవర్లు నిబంధనలు పాటిస్తూ తమ భద్రతతో పాటు ప్రయాణికుల రక్షణను కూడా బాధ్యతగా తీసుకోవాలని ఆయన కోరారు.

పరీక్షల సమయంలో విద్యార్థులు ఒత్తిడికి గురికావద్దు : డాక్టర్ ఉమాశ్రీ

జన్నారం,ఫిబ్రవరి13(వుదయం విలేకరి): మానసిక ఒత్తిడికి గురి కాకుండా పదవ తరగతి విద్యార్థులు పరీక్షలకు సిద్ధం కావాలని ప్రభుత్వ ఆస్పత్రి వైద్యురాలు డాక్టర్ ఉమాశ్రీ అన్నారు. శుక్రవారం రోజున మండలంలోని తపాలాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు మానసిక ఒత్తిడికి గురికాకుండా పరీక్షలకు ఏ విధంగా సిద్ధం కావాలో డాక్టర్ ఉమాశ్రీ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పరీక్షలకు వెళ్లే సమయంలో తొందర పడవద్దని, సానుకూల దృక్పథంతో పరీక్షలు రాయాలని సరైన నిద్ర మంచి ఆహారం యోగా మెడిటేషన్ వల్ల మానసిక ఒత్తిడిని నివారించవచ్చునని విద్యార్థులకు తెలియజేశారు. పరీక్షా ఫలితాలు ఏ విధంగా వచ్చిన సానుకూల దృక్పథంతో ఉండాలని సూచించారు అనంతరం పాఠశాలలోని మధ్యాహ్న భోజన వంటశాల పరిసరాలను పరిశీలించి నిర్వాహకులకు పరిశుభ్రతపై పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎం ఎల్ హెచ్ పి సందీప్, హెల్త్ అసిస్టెంట్ కొల్లూరి కమలాకర్, ఆశా కార్యకర్త లలిత, పాఠశాల ఉపాధ్యాయులు చంద్రిక, గోపాల్ విద్యార్థులు పాల్గొన్నారు.

మంథనిలో 'దుద్దిళ్ల' మార్క్ సునామీ

- మున్సిపాలిటీపై ఎగిరిన కాంగ్రెస్ జెండా
- మంత్రి శ్రీధర్ బాబు వ్యూహానికి విపక్షాలు చిత్తు
- 13 వార్డుల్లో 11 కైవసం

మంథని, ఫిబ్రవరి 13(వుదయం ప్రతినిధి): మంథని మున్సిపల్ ఎన్నికల ఫలితాల్లో భారత జాతీయ కాంగ్రెస్ చరిత్ర సృష్టించింది. రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు గారి అసాధారణ నాయకత్వం మరియు పక్కా వ్యూహంతో మంథని మున్సిపాలిటీపై కాంగ్రెస్ జెండా రెపరెపలాడింది. పట్టణ ఓటర్లు ఏకపక్షంగా హస్తం గుర్తుకు పట్టం కట్టడంతో, మొత్తం 13 వార్డులకు గాను ఏకంగా 11 స్థానాలను కైవసం చేసుకుని కాంగ్రెస్ పార్టీ తన రాజకీయ ఆధిపత్యాన్ని చాటిచెప్పింది. అభ్యర్థుల ఎంపిక నుంచి క్షేత్రస్థాయి ప్రచారం వరకు ప్రతి అడుగును మంత్రి శ్రీధర్ బాబు స్వయంగా పర్యవేక్షించడం ఈ విజయానికి వెన్నెముకగా నిలిచింది. మంథని పట్టణాన్ని రాష్ట్రంలోనే మోడల్ టౌన్‌గా తీర్చిదిద్దాలన్న ఆయన సంకల్పం, అభివృద్ధిపై ఆయనకున్న విజన్ పట్ల ప్రజలు పూర్తి విశ్వాసాన్ని ప్రకటించారు. ఈ విజయం మంత్రి శ్రీధర్ బాబు గారికి ప్రజల్లో ఉన్న ఆదరణకు, ఆయన రాజకీయ చాణక్యతకు నిలువెత్తు నిదర్శనం. మంత్రి శ్రీధర్ బాబు మార్గనిర్దేశనంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీను బాబు క్షేత్రస్థాయిలో కార్యకర్తలను ఏకతాటిపైకి తెచ్చి, అభ్యర్థులను విజయతీరాలకు చేర్చడంలో కీలక పాత్ర పోషించారు. "మంథని అభివృద్ధి – దుద్దిళ్ల సోదరుల నిబద్ధత" అనే నినాదంతో సాగిన ప్రచారం ఓటర్లను విశేషంగా ఆకట్టుకుంది. మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్ పేర్ల పేరు దాదాపు ఖరారు. పార్టీ వర్గాల సమాచారం ప్రకారం భారీ మెజార్టీ నేపథ్యంలో మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎంపికపై స్పష్టత వచ్చేసింది: మున్సిపల్ చైర్మన్‌గా: 11వ వార్డు విజేత వోడ్నాల శ్రీనివాస్, వైస్ చైర్మన్‌గా: 5వ వార్డు విజేత ముసుకుల సహేందర్ రెడ్డి. వీరి ఎంపిక దాదాపు ఖరారైందని, ఫిబ్రవరి 16న జరగబోయే ప్రత్యేక సమావేశంలో వీరు అధికారికంగా బాధ్యతలు చేపట్టనున్నారని సమాచారం. విజేతల జాబితా (వార్డుల వారీగా): 1 , కుర్ర లింగయ్య , (కాంగ్రెస్), 2,నూకల కమల్ , (కాంగ్రెస్), 3, మాచిడి రాజు గౌడ్ , (బీఆర్ఎస్), 4, మద్దికట్ల స్రవంతి రమేష్ బాబు , (కాంగ్రెస్), 5, ముసుకుల సహేందర్ రెడ్డి, (కాంగ్రెస్), 6, పోతరవేణి శ్రీలత క్రాంతి కుమార్, (ఫార్వర్డ్ బ్లాక్), 7, జంబోజు శ్రీమతి సమ్మయ్య (కాంగ్రెస్), 8, లైశెట్టి రజిత రాజు (కాంగ్రెస్), 9, మారుపాక నిహారిక నాగరాజు (కాంగ్రెస్), 10, పెంటరి రాజేందర్ (కాంగ్రెస్), 11, వోడ్నాల శ్రీనివాస్ ,(కాంగ్రెస్), 12 ,వేముల లక్ష్మీ సమ్మయ్య, (కాంగ్రెస్), 13 , ఎల్లంకి వంశీధర్ (కాంగ్రెస్). అభివృద్ధి బాటలో మంథని! మంత్రి శ్రీధర్ బాబు కి సీఎం రేవంత్ రెడ్డి తో ఉన్న సాన్నిహిత్యం, రాష్ట్ర కేబినెట్‌లో ఆయనకున్న ప్రాధాన్యత కారణంగా మంథని పట్టణానికి భారీగా నిధులు వస్తాయని ప్రజలు ఆశిస్తున్నారు. మౌలిక వసతులు, పారదర్శక పాలన మరియు వేగవంతమైన సమస్యల పరిష్కారమే లక్ష్యంగా కొత్త మున్సిపల్ బోర్డు అడుగులు వేయబోతోంది.

అంగరంగ వైభవంగా శ్రీ అభయ ఆంజనేయ స్వామికి పూజలు హోమాలు.

- ఘనంగా శ్రీ అభయ ఆంజనేయస్వామి తొమ్మిదవ వార్షికోత్సవం.
- ఓడిసిఎంఎస్ మాజీ చైర్మన్ రామస్వామినాయక్ ప్రత్యేక పూజలు.
- పూజల అనంతరం మహా అన్నదానం.

ఖానాపురం, ఫిబ్రవరి 13 (వుదయం ప్రతినిధి): మండల కేంద్రంలోని హనుమాన్ బస్టాండ్ హనుమాన్ విగ్రహం వద్ద శ్రీ అభయ ఆంజనేయస్వామికి అంగరంగ వైభవంగా పూజలు హోమాలను ఆలయ అర్చక స్వామి తాడూరి నాగరాజుచార్యులు పూజలు హోమాలు నిర్వహిస్తుండగా భక్తులు పరవశించిపోయారు. మండల కేంద్రంలో శ్రీ అభయ ఆంజనేయస్వామి విగ్రహం ఏర్పాటుచేసి 8 సంవత్సరాలు పూర్తి చేసుకుని తొమ్మిదవ సంవత్సరంలోకి ప్రవేశిస్తున్న సందర్భంగా విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు హోమాలు తదితర కార్యక్రమలను ఆలయ అర్చక స్వామి బృందం ఆధ్వర్యంలో శ్రీ అభయ ఆంజనేయస్వామి తొమ్మిదవ వార్షికోత్సవము సందర్భంగా ప్రత్యేక పూజలను హోమాలను విగ్రదాత కొణతం శ్రీనివాసరెడ్డిఅరుణ దంపతుల తోపాటు, హోమం, పూజలలో కూర్చున్న దంపతులు వల్లెపు శ్రీనివాస్ అనిత దంపతులు, తూడి కోటేశ్వరావుప్రభావతి దంపతులు, ముడుసు రమేష్ కళ్యాణి దంపతులు, కొత్తపెల్లి వెంకటేశ్వర్లుఅనసూర్య దంపతులు, కీర్తి వీరేష్ పూజిత దంపతులు, వెంకట్రావుసావిత్రి దంపతులు, రామాచారికవిత దంపతులు, నవీన్ స్రవంతి దంపతులు, సదానందంరాజేశ్వరి దంపతులు, వంశిఅశ్విని దంపతులు ఆంజనేయస్వామికి పూజలు హోమాలను అంగరంగ వైభవంగా ఆలయ అర్చక స్వామి బృందం నిర్వహించారు. శ్రీ అభయ ఆంజనేయస్వామిని ఉమ్మడి జిల్లా మాజీ ఓడిసి ఎంఎస్ చైర్మన్ గుగులోత్ రామస్వామినాయక్, సొసైటీ సీఈవో ఎల్లబోయిన ఆంజనేయులు సిబ్బంది స్వామిని దర్శించుకుని కొబ్బరికాయ కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

శ్రీ అభయ ఆంజనేయస్వామి విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు హోమం అనంతరం మహా అన్నదానమును దాతల ఆలయ కమిటీ గ్రామస్తుల ఆధ్వర్యంలో నిర్వహించారు.

పాఠశాలలో ఘనంగా ఆంగ్ల భాషా దినోత్సవం

హనుమకొండ టౌన్, ఫిబ్రవరి 13(వుదయం ప్రతినిధి): ప్రముఖ ఆంగ్లేయ కవయిత్రి సంఘ సేవా సంస్కర్త సరోజినీ నాయుడు జన్మదినాన్ని పురస్కరించుకొని హనుమకొండలోని పీఎంశ్రీ ప్రాక్టీసింగ్ ఉన్నత పాఠశాలలో జాతీయ ఆంగ్ల భాషా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని విద్యార్థినిలకు రంగోలి పోటీలను నిర్వహించారు. పాఠశాల ఆంగ్ల ఉపాధ్యాయులు యం.రోజా రాణి, లక్ష్మీణాచారి పాల్గొని ఆంగ్ల దినోత్సవం ప్రాశస్త్యాన్ని విద్యార్థినిలకు వివరించారు. పాఠశాల ఇన్ చార్జి హెడ్మాస్టర్ జగన్నాథం ఇతర ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు. విద్యార్థినీలకు నిర్వహించిన రంగోలి పోటీలకు పాఠశాల సంగీత ఉపాధ్యాయిని వద్దిరాజు నివేదిత , సైన్స్ టీచర్ పద్మ న్యాయ న్యాయ నిర్ణీతలుగా వ్యవహరించారు. గెలుపొందిన విద్యార్థినిలకు బహుమతి ప్రధానం చేశారు.

CPM కు ఓటు వేసిన ప్రజలకు ధన్యవాదాలు

- కాంగ్రెస్ అసమర్థత వల్లే బీజేపీ గెలుపు

సిపిఎం పోటీ చేసిన రెండు వార్డులో సిపిఎం కు ఓటు వేసిన ప్రజలకు సిపిఎం జిల్లా కమిటీ ధన్యవాదాలు తెలియజేస్తుంది . డబ్బు ,కులం ,మతం కు లొంగ కుండా నిఖార్సైన ఓట్లు సిపిఎం కు పడ్డాయి .సిపిఎం పార్టీ ఈ ఎన్నికల్లో సైద్ధాంతిక రాజకీయ పోరాటం చేసింది . కాంగ్రెస్ అసమర్థత ,లౌకిక పార్టీలను కలుపు కొని పని చేయకపోవడం వల్లనే బీజేపీ చైర్మన్ స్థానాన్ని కైవసం చేసుకునే పరిస్థితి వచ్చిందని సిపిఎం జిల్లా కమిటీ అభిప్రాయపడుతోంది. బీజేపీ విజయం లౌకిక వాదానికి ,భారత రాజ్యాంగానికి గొడ్డలి పెట్టు లాంటిది . పట్టణ ప్రజల ఆకాంక్షలయిన సిమెంట్ పరిశ్రమను తెరిపించి ,విమానాశ్రయం నిర్మించి ,ఆదిలాబాద్ నుండీ ఆర్మూర్ వరకు రైల్వే లైన్ మంజూరు చేసి బీజేపీ చిత్తశుద్ధిని చాటుకోవాలని కోరారు. అభివందనలతో,..దర్శనాల మల్లేష, సిపిఎం జిల్లా కార్యదర్శి.

ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన ? ఘనంగా 2కె వాకథాన్ నిర్వహణ

ఖమ్మం, వుదయం బ్యూరో ఫిబ్రవరి 13: భారతీయ రిజర్వ్ బ్యాంక్ (ఖీఃఎ) మార్గదర్శకాల మేరకు నిర్వహిస్తున్న ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలు – 2026 లో భాగంగా, నేడు ఖమ్మం నగరంలో 2కె వాకథాన్‌ను విజయవంతంగా నిర్వహించారు. బ్యాంకింగ్ నిబంధనలు, ముఖ్యంగా ఐజఅ (కెవైసి) అప్‌డేట్స్ మరియు సైబర్ మోసాలపై ప్రజల్లో చైతన్యం తీసుకురావడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం జరిగింది.?ముఖ్య అతిథులు మరియు పాల్గొన్నవారు:ఈ వాకథాన్‌లో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (జఃఎ) డిజిఎం శ్రీ హనుమంత రెడ్డి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఞఃఎ) ఆర్.ఎమ్ శ్రీ రాజశేఖర్, తెలంగాణ గ్రామీణ బ్యాంక్ (ఒఈః) ఆర్.ఎమ్ శ్రీ ప్రసన్న కుమార్, ఖమ్మం లీడ్ జిల్లా మేనేజర్ (ఒఆఓ) శ్రీ ఏ. రవి ప్రసాద్, డిపిఎం శ్రీ ఆంజనేయులు, మరియు వివిధ బ్యాంకుల ఏపీఎంలు (ంఖఓబ), సిఎఫ్ఎల్ (అఈఒ) కౌన్సిలర్లు, ఇతర బ్యాంకు సిబ్బంది మరియు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.?కార్యక్రమ వివరాలు:?ప్రారంభం: ఈ వాకథాన్ స్థానిక ఎస్‌బిఐ జడ్పీ బ్రాంచ్ (ఞఃఎ జిఖ ఃతీజీనిఇష్ట) వద్ద ప్రారంభమైంది.?ముగింపు: నగరంలోని పటేల్ స్టేడియం వద్ద ముగిసింది.?సుమారు 120 మంది బ్యాంక్ ఉద్యోగులు మరియు ప్రజలు ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొని జయప్రదం చేశారు.?ఈ సందర్భంగా బ్యాంకింగ్ అధికారులు మాట్లాడుతూ, పెరుగుతున్న డిజిటల్ లావాదేవీల నేపథ్యంలో ప్రజలు సైబర్ నేరగాళ్ల బారిన పడకుండా జాగ్రత్త వహించాలని, అనవసరమైన లింక్‌లను క్లిక్ చేయవద్దని మరియు తమ వ్యక్తిగత బ్యాంకింగ్ వివరాలను ఎవరికీ తెలపకూడదని సూచించారు.

ప్రజలను మెప్పించేవిధంగా కాంగ్రెస్ పాలన సాగాలి.

నిస్వార్థమైన సేవ,పారదర్శక పాలన అందించాలి:ముస్లిం ఐక్య సంఘం నేతలు మౌలానా షేక్ ముజాహిద్ షేక్ హుస్సేన్.

మధిర, ఫిబ్రవరి 13, వుదయం ప్రతినిధి: మధిర మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ కుటమి 21స్థానాల్లో విజయం సాధించి అజేయ శక్తిగా నిలిచిందని,డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క చేస్తున్న అభివృద్ధికి ప్రజలు మద్దతుగా నిలిచారని తెలంగాణ ముస్లిం ఐక్య సంఘం రాష్ట్ర అధ్యక్షులు మౌలానా షేక్ ముజాహిద్, రాష్ట్ర ఉపాధ్యక్షులు షేక్ హుస్సేన్ సాహెబ్ అన్నారు.శుక్రవారం మధిర మున్సిపాలిటీ 22 వార్డులకు వెలువడిన ఎన్నికల ఫలితాల్లో తెలంగాణ ముస్లిం సంఘం ఐక్య సంఘం బలపరిచిన కాంగ్రెస్ పార్టీ 13వ వార్డు అభ్యర్థి షేక్ రషిదున్ 239 ఓట్ల మెజార్టీతో విజయం సాధించటంతో ఆమెకి ఐక్య సంఘం శుభాకాంక్షలు తెలిపింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,వార్డు కౌన్సిలర్ గా గెలిచిన అభ్యర్థులు నిస్వార్థంగా, పారదర్శకంగా ప్రజారంజక పాలన అందించాలని అన్నారు.అనంతరం 13వ వార్డులో గెలుపొందిన కాంగ్రెస్ అభ్యర్థి షేక్ రషిదును మాట్లాడుతూ,తనకు ఓట్లు వేసి ఇంతటి ఘన విజయాన్ని అందించిన 13వ వార్డు ప్రజలకి,కాంగ్రెస్ పార్టీ టికెట్ ఇచ్చి ప్రోత్సహించిన డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కకి,తనకి మద్దతు ప్రకటించిన తెలుగుదేశం, ముస్లిం ఐక్య సంఘంనికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సయ్యద్ రషీద్, షేక్ హైదర్, షేక్ గాలిబ్,దుంప వెంకటేశ్వర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ఆధ్వర్యంలో ఆర్థిక డిజిటల్ అక్షరాస్యతపై అవగాహన సదస్సు.

మధిర ఫిబ్రవరి 13, వుదయం ప్రతినిధి.మధిర మండలం మడుపల్లి గ్రామంలో శుక్రవారం నాడు ప్రభుత్వ రంగ సంస్థ మడుపల్లి శాఖ తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ప్రవేశపెట్టే పథకాలపై గ్రామ ప్రజలకు నాబార్డ్ వారి ఆర్థిక అక్షరాస్యత నిధులు సహకారంతో అవగాహన సదస్సు నిర్వహించారు. ముందుగా కళాజాత బృందం వారు బ్యాంకు ద్వారా అందించే పథకాలను వివరించారు.ఈ సందర్భంగా గ్రామీణ బ్యాంక్ బ్రాంచ్ మేనేజర్ కె.నాగలక్ష్మి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో ఉన్న ప్రతి ఒక్కరు సురక్ష బీమా యోజన పథకం కింద ఏడాదికి రూ.20 రూపాయల చెల్లిస్తే రూ.2 లక్షల వరకు ప్రమాద బీమా వర్తిస్తుందని అన్నారు.జీవనజ్యోతి బీమా యోజన పథకం కింద ఏడాదికి రూ.436 రూపాయలు చెల్లిస్తే జీవిత బీమా రూ.2లక్షలు వరకు వర్తిస్తుందని అన్నారు.జన్ ధన్ ఖాతా ద్వారా జీరో అకౌంట్ ఉచితంగా తెరుస్తామని బ్రాంచ్ మేనేజర్ కె.నాగలక్ష్మి తెలిపారు.

చండూరు మున్సిపల్ పీఠం కాంగ్రెస్ కైవసం ? ఘనంగా విజయోత్సవ ర్యాలీ

చండూరు, ఫిబ్రవరి 13(వుదయం విలేఖరి): చండూరు మున్సిపల్ పీఠాన్ని కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకున్న సందర్భంగా పట్టణంలో ఘనంగా విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, మాజీ డీసీసీబీ చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి హాజరై ప్రసంగించారు.ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ, తన మాటకు గౌరవం ఇచ్చి చండూరులో ఏడు వార్డులు గెలిపించిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. పట్టణంలో ఉన్న ప్రధాన సమస్యలైన డ్రైనేజ్, త్రాగునీటి సమస్యలను వెంటనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అదేవిధంగా 500 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయడానికి కృషి చేస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాబోయే మున్సిపల్ చైర్మన్ కోడి శ్రీనివాసులు, కోడి గిరిబాబు, కోడి సుష్మ వెంకన్న, కలిమికొండ పారిజాత జనార్ధన్, కటకం రమేష్, భూతరాజు దశరథ, బుషిపాక వాసు, జెల్ల ధనమ్మ శ్రీనివాస్, కాంగ్రెస్ , సీపీఐ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

జయశంకర్ భూపాలపల్లి ఫిబ్రవరి 13 (వుదయం జిల్లా ప్రతినిధి): బాధిత కుటుంబానికి ఆర్ఎంపీ పి.ఎం.పి సంఘం నాయకులు ఆర్థిక సహాయాన్ని అందించారు మహాదేవపూర్ మండలం బొమ్మపూర్ గ్రామానికి చెందిన ఆర్.ఎం.పి వైద్యుడు మూతి రాజబాబు ఇటీవల మృతి చెందగా శుక్రవారం 11వ రోజు కార్యక్రమంలో ఆర్.ఎం.పి పి.ఎం.పి సంఘం నాయకులు పాల్గొని మహాదేవపూర్ యూనియన్ తరపున బాధిత కుటుంబానికి 45000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు కార్యక్రమంలో మహాదేవపూర్ మండల ఆర్.ఎం.పి పి.ఎం.పి అధ్యక్షుడు కల్వచర్ల రమేష్ ప్రధాన కార్యదర్శి మోరే సతీష్ కుమార్ జిల్లా ఉపాధ్యక్షుడు దొడ్ల అశోక్ జిల్లా ఈసీ నెంబర్ సింగిరెడ్డి రమేష్ రెడ్డి సభ్యులు ఆకుల రాజన్న హబీబ్ ఖాన్ రాజు రమేష్ ముత్యాల ఇంతియాజ్ శశాంక్ తిరుపతి లచ్చిరెడ్డి రవీందర్ రాజ్ కుమార్, బీసీ సంఘం నాయకులు కురతోట కృష్ణమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి నిబంధనలు బేఖాతారు

పనిచేయని కూలీలకు నకిలీ హాజరు ఉపాధిలో ఫీల్డ్ అసిస్టెంట్ల చేతివాటం

కేసముద్రం ఫిబ్రవరి 13 (వుదయం ప్రతినిధి)జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం గ్రామీణ ప్రాంతాల్లో నివసించే పేద ప్రజలు వరంగా భావిస్తారు వారి జీవనోపాధికి సంవత్సరంలో కనీసం వందరోజుల ఉపాధిని కల్పిస్తూ వలసలను తగ్గించాలని ప్రజలు నివసిస్తున్న చోటే ఉపాధిని కల్పిస్తూ ప్రజలను అభివృద్ధి దిశగా తీసుకెళ్లాలనే ప్రభుత్వా లక్ష్యాన్ని బూడిదలో పోసిన పన్నీరుల వృధా చేస్తూ ప్రభుత్వ నిబంధనలను అధికారుల ఆదేశాలను సైతం తుంగలో తొక్కుతూ ఉపాధి నిధులను పక్కదారి పట్టిస్తూ ఫీల్డ్ అసిస్టెంట్లు కాసుల వర్షం కురిపిస్తున్నారు ఉపాధిలో ఎన్ని అవకాతవకలు జరిగిన నామవాత్రపు విచారణలతో సంబంధితలపై ఎలాంటి చర్యలు తీసుకోకుండా వారిని అధికారులు ప్రోత్సహిస్తున్నారని ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. ఉపాధిలో ఏవైనా అవినీతి జరిగిందని అధికారుల దృష్టికి తీసుకుపోయిన ''అందుడికి అద్దం చూపించినట్లుగా'' ఉందని పలువురు చర్చించుకుంటున్నారు. వివరాల్లోకి వెళితే కేసముద్రం మండలం పెనుగొండ, గాంధీనగర్ గ్రామపంచాయతీ ల పరిధిలో జరుగుతున్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనుల్లో అవకాతవకలు జరిగిన సంబంధిత పర్యవేక్షణ అధికారులు నోరు మెదపని వైనం. కూలీల హాజరు నమోదు చేసే ఎన్ ఎం ఎం ఎస్ యాప్ లో పనిచేసిన కూలీల ఫోటోలే అప్లోడ్ చేయాలన్న ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా పనిలో హాజరుకాని కూలీల పేర్లకు బదులుగా పనిలో ఉన్న వారిని మరల మరల తీస్తూ పనిలో హాజరుకాని కూలీల ఖాతాల్లో డబ్బు జమ అయ్యేలా చేస్తున్నారు. ఉపాధిలో అవకాతవకలు జరుగుతున్నాయని అధికారుల దృష్టికి తీసుకెళ్లిన ఎలాంటి ప్రయోజనం లేకుండా పోయింది. అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పుడే స్పందిస్తే ప్రభుత్వానికి ఎలాంటి నష్టం ఉండదు. స్పందించకుండా వదిలేస్తే తర్వాత ఆడిట్ చేసి రికవరీ రాసిన పెద్దగా రికవరీ చేసిన దాఖలాలు కనబడవు అని ప్రజలు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు. జిల్లా అధికారులు ప్రతి సంవత్సరం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పై మండల అధికారులకు, టెక్నికల్ అసిస్టెంట్ లకి, ఫీల్డ్ అసిస్టెంట్లకు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిబంధనలపై అవగాహన కల్పిస్తున్న అధికారుల ఆదేశాలను తుంగలో తొక్కుతూ అధికారుల ఆదేశాలు ప్రభుత్వ నిబంధనలతో మాకు పనేంటి అన్న రీతిలో వారి ఇష్టానుసారంగా కూలీలతో కుమ్మక్కై పనికిరాని వారి ఖాతాలో డబ్బు జమ అయ్యాక కూలీలకు ఎంతోకొంత చేతిలో పెట్టి మొత్తాన్ని మాయం చేస్తున్నారన్న వార్తలు వినిపిస్తున్నాయి. జరిగిన అవకాతవకల పై ఫీల్డ్ అసిస్టెంట్ లని మందలించిన మేము ఏం తప్పు చేయలేదు అలా రాని వారిపై హాజరు నమోదు చేయలేదు అలా చేసిన యాప్ లో తీసుకోదు అని చెప్పడం విస్మయం. ఇదంతా ఇలా ఉంటే మరి పనికి రానివారు పనిచేసే కొలతలను ఎలా చూపెడుతున్నారు టెక్నికల్ అసిస్టెంట్ చూసి చూడనట్లు వ్యవహరించడమే ఇందుకు కారణమా. ఉపాధి పని అయిపోయాక బిల్లులు పెట్టాలంటే ఎవరి సంతకం పెట్టాలి వారు పెట్టేముందు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి పని ప్రదేశం దగ్గర వారి పర్యవేక్షణ ఎలా ఉండాలి ఇవన్నీ సక్రమంగా జరిగితే ఇలాంటి అవకాతవకలు జరగవు జరిగాయి అంటే అధికారుల హస్తం కూడా ఉందా? అని ప్రజలు చర్చించుకుంటున్నారు. ఇలా కూలికి రాని వారి ఖాతాల్లో జమ అయినా డబ్బులు రికవరీ చేసి ప్రజాధనాన్ని వృధా కాకుండా చూడాలని పలువురు కోరుకుంటున్నా. ఇప్పటికైనా అధికారులు స్పందించి సంబంధితులపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరారు.కేసముద్రం మండల ఉపాధి అధికారి ఏపీవో వివరణ కోరగా....కేసముద్రం మండలం పెనుగొండ ,గాంధీనగర్ గ్రామపంచాయతీ పరిధిలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనుల్లో జరిగిన అవకాతవకలపై మండల ఉపాధి అధికారి ఏ.పీ.ఓ ను వివరణ కోరగా వారు మాట్లాడుతూ.. పెనుగొండ, గాంధీనగర్ గ్రామపంచాయతీలలో జరిగిన జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అవకతవకలపై విచారణ చేసి సంబంధితలపై చర్యలు తీసుకుంటామని తెలిపారు.

నూతన సర్పంచులు,అధికారుల పరిచయ సన్మాన కార్యక్రమం.

ఫిబ్రవరి 13 (ధర్మసాగర్ వుదయం ప్రతినిధి)ధర్మసాగర్ మండల పరిషత్ కేంద్రంలో ఎంపీడీవో అనిల్ కుమార్ ఏర్పాటుచేసిన సర్పంచులు మండల వివిధ శాఖలకు సంబంధించిన ప్రభుత్వ అధికారులు కార్యక్రమం ఏర్పాటుచేసి ముఖ్యఅతిథిగా డిఆర్డిఓ పాల్గొని సర్పంచ్లకు శుభాకాంక్షలు తెలిపి ప్రజలకు అందుబాటులో ఉంటూ గ్రామానికి వచ్చే నిధులపై శ్రద్ధ వహించి ప్రతి గ్రామంలో ఉన్న సమస్యలు ఏ శాఖకు సంబంధించిన సమస్య అయితే అధికారికి తెలియపరుస్తూ సమస్యలను అతి త్వరగా పరిష్కారం అయ్యేలా చూడాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ సదానంద్, ధర్మసాగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి. డాక్టర్ పి.మహేందర్ , అంగన్వాడి సూపర్వైజర్లు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

ములుగు మున్సిపాలిటీ చైర్మన్ గా యాదవులకు అవకాశమివ్వండి ?

మంత్రి సీతక్కకు విజ్ఞప్తి చేసిన తెలంగాణ యాదవ మహాసభ జిల్లా రాష్ట్ర నాయకులు

ములుగు, ఫిబ్రవరి 13 (వుదయం ప్రతినిధి) : ములుగు జిల్లాకేంద్రం లో యాదవ మహాసభ గౌరవ అధ్యక్షులు నర్రవుల వెంకటేశ్వర్లు యాదవ్. ఆధ్వర్యంలో లో జరిగిన సమావేశం లో సామాజిక న్యాయ వేదిక రాష్ట్ర అధ్యక్షులు ఏష బోయిన సాంబయ్య యాదవ్ మాట్లాడుతూ బిసి కులాల లో అత్యధిక జనాభా కలిగిన గొల్ల కురుమలకు కాంగ్రెస్ పార్టీ ఎలాంటి ప్రాధాన్య పోస్టులు ఇవ్వలేదు ములుగు జిల్లా లో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్ష పోస్టులు గాని పార్టీ పదవులు ఇప్పటివరకు కల్పించ లేదు ఇప్పుడు జరిగినటువంటి మున్సిపల్ ఎన్నికల లో నలుగురు యాదవులు గెలిచి తమ సత్తా చాటిన విషయం తెలిసిందే ములుగులో కులాల సామాజిక న్యాయం ప్రకారం యాదవులకు ప్రాధాన్యత ఇవ్వాలని సామాజిక న్యాయ వేదిక రాష్ట్ర అధ్యక్షులు ఏష బోయిన సాంబయ్య యాదవ్ కోరారు ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు రాష్ట్ర నాయకులు రవి యాదవ్ జిల్లా అధ్యక్షులు సాగర్ యాదవ్ జిల్ల ప్రధాన కార్యదర్శి ప్రసాద్ యాదవ్ సంపత్ కుమార్ యాదవ్ సింహాద్రి యాదవ్ తదితరులు పాల్గొన్నారు

ఆర్థిక అక్షరాస్యత మరియు సైబర్ క్రైమ్అవగాహన సదస్సు

ఖమ్మం వుదయం బ్యూరో ఫిబ్రవరి 13ప్రభుత్వ డిగ్రీ కళాశాల (నయా బజార్), ఖమ్మంముఖ్య అతిథులు: × శ్రీ చేతన్ గోరేకర్ గారు (ఖీఃఎ ఒఆూ)?శ్రీ ఫణీంద్ర గారు (సైబర్ క్రైమ్ ఆూఖ)?కార్యక్రమ ముఖ్యాంశాలు?ఖమ్మం ఎల్.డి.ఎం (ఒఆఓ) ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సదస్సులో సుమారు 130 మంది విద్యార్థులు, కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు మరియు అఈఒ ప్రతినిధులు పాల్గొన్నారు.?ఆర్థిక అవగాహన: ఆర్‌బిఐ ఎల్‌డిఓ శ్రీ చేతన్ గోరేకర్ గారు సురక్షితమైన బ్యాంకింగ్ విధానాలు, డిజిటల్ లావాదేవీల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలు మరియు ఆర్‌బిఐ కస్టమర్ రక్షణ నిబంధనల గురించి విద్యార్థులకు వివరించారు.?సైబర్ భద్రత: సైబర్ క్రైమ్ డిఎస్పీ శ్రీ ఫణీంద్ర గారు ప్రస్తుత కాలంలో జరుగుతున్న రకరకాల సైబర్ నేరాల గురించి, సోషల్ మీడియా భద్రత మరియు ఆన్‌లైన్ మోసాల బారిన పడకుండా ఉండటానికి పాటించాల్సిన సూత్రాలను తెలియజేశారు.?విద్యార్థుల సందేహాలు: విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని, ఎల్‌డిఓ మరియు డిఎస్పీ గార్లతో ముఖాముఖి చర్చించారు. తమకు ఉన్న సందేహాలను అడిగి నివృత్తి చేసుకున్నారు.

వాసవి కన్యకా పరమేశ్వరి దేవ్యాలయంలో అన్నప్రసాద వితరణ.

మధిర,ఫిబ్రవరి13 (వుదయం ప్రతినిధి)మధిర శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి దేవ్యాలయంలో ప్రతి శుక్రవారం అన్న ప్రసాద వితరణ కార్యక్రమం లో భాగంగా శుక్రవారం అన్నప్రసాద వితరణ ఏర్పాటు చేయడం జరిగినది.ఈసందర్భంగా అన్నదాన దాతలు మాట్లాడుతూ అన్నిదానాలలో కెల్లా అన్నదానం మిన్న అని,అన్నం పరబ్రహ్మ స్వరూపమని ప్రతి ఒక్కరూ పుట్టినరోజు,పెళ్లిరోజుల సందర్భంగా పేదలకు అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని,అన్నదాతలను ప్రోత్సహించాలని కోరారు.శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవ్యాలయంలో ప్రతి శుక్రవారం అన్న ప్రసాద వితరణ కార్యక్రమం ఏర్పాటు చేయడం పట్ల దేవాలయ కమిటీని అభినందించారు. అన్నదాన కార్యక్రమానికి చెడే రామకోటేశ్వరరావు,వద్మావతి కుమారుడు వేణుగోపాల్ గుప్తా,దారా చిన్నారావు,జీవిత,దారా దేవాన్స్ గాయత్రి, నామ పుల్లయ్య,పేరమ్మ, తారంగధర్, అనిత,రాంప్రసాద్, ధనలక్ష్మి, కృష్ణ ప్రసాద్,కృష్ణవేణి, మేఘన సిద్ధార్థ,కీర్తన కార్తీక్ జిస్మిత గార్ల ఆర్థిక సహకారంతో అన్నదాన కార్యక్రమంనిర్వహించబడినది.ఈ కార్యక్రమంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవాలయం అధ్యక్షులు పల్లపోతు ప్రసాదరావు,ప్రధాన కార్యదర్శి కుంచం కృష్ణారావు,కోశాధికారి దాచేపల్లి రాము కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

విధేయతకే పట్టం కట్టిన ఓటర్లు.. 18వ వార్డులో సుబ్బారావు విజయం

కోదాడ: ఫిబ్రవరి 13(వుదయం) కోదాడమున్సిపల్ ఎన్నికల్లో 18వ వార్డు స్వతంత్ర అభ్యర్థి కర్రీ సుబ్బారావు సంచలన విజయం సాధించారు. గంటల వ్యవధిలో పార్టీలో చేరి టికెట్ దక్కించుకున్న కాంగ్రెస్ అభ్యర్థిని కాదని, ఏళ్ల తరబడి వార్డులో సేవలందిస్తున్న సుబ్బారావుకే ఓటర్లు మొగ్గు చూపారు.కాంగ్రెస్ అభ్యర్థి ఉప్పగండ్ల శ్రీనివాసరావుపై 36 ఓట్ల మెజారిటీతో సుబ్బారావు విజేతగా ఎన్నికల అధికారులు ప్రకటించారు. టికెట్ కేటాయింపులో జరిగిన అన్యాయానికి ఓటర్లే తీర్పు చెప్పారని స్థానికులు అభిప్రాయపడ్డారు.ఈ విజయం తనపై ప్రజల విశ్వాసానికి నిదర్శనమని సుబ్బారావు ఆనందం వ్యక్తం చేశారు. గెలుపు అనంతరం సిపిఐ నేత బద్దం భద్రారెడ్డి, వార్డు ప్రముఖులు ఆయనను అభినందించారు.

మధిర మున్సిపాలిటీలో కాంగ్రెస్ ఘన విజయం.

22లో 21 వార్డులు కైవసం బిఆర్ఎస్‌కు ఒక్కటే.

మధిర, ఫిబ్రవరి 13(వుదయం ప్రతినిధి)మధిర మున్సిపాలిటీ పరిధిలో జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించింది. మొత్తం 22 వార్డులలో 21 వార్డులను కాంగ్రెస్ కైవసం చేసుకోగా,కేవలం ఒక వార్డులో మాత్రమే బిఆర్ఎస్ అభ్యర్థి విజయం సాధించారు. బీజేపీకి ఒక్క వార్డూ దక్కలేదు.ఫలితాలు వెలువడగానే పట్టణంలో కాంగ్రెస్ శ్రేణులు సంబరాలు జరుపుకున్నాయి. అధిక మెజారిటీతో గెలుపొందిన నేపథ్యంలో మున్సిపాలిటీలో కాంగ్రెస్ ఆధిపత్యం స్పష్టమైంది.వార్డు వారీగా విజేతలు1వ వార్డు దోర్నాల శిరీష (కాంగ్రెస్),2వ వార్డు బాణావత్ వెంకట రమణ (కాంగ్రెస్),3వ వార్డు బెజ్జం రాజు (కాంగ్రెస్),4వ వార్డు సామినేని సుజాత (కాంగ్రెస్),5వ వార్డు పిల్లి సునీత (కాంగ్రెస్),6వ వార్డు వేమిరెడ్డి లక్ష్మి తులసి (కాంగ్రెస్), 7వ వార్డు శీలం నర్సిరెడ్డి (కాంగ్రెస్),8వ వార్డు యన్నం కోటేశ్వరరావు (కాంగ్రెస్),9వ వార్డు ఎర్రందాసు చారులత (కాంగ్రెస్),10వ వార్డు బోడెపూడి రేవతి (కాంగ్రెస్ కూటమి),11వ వార్డు గద్దల మాధురి (కాంగ్రెస్),12వ వార్డు మోదుగు నాగలక్ష్మి (కాంగ్రెస్), 13వ వార్డు షేక్ రసీద్దీన్ (కాంగ్రెస్),14వ వార్డు శ్రీపాలశెట్టి వెంకట్రావు (కాంగ్రెస్),15వ వార్డు నకిరికంటి రాజేశ్వరి (కాంగ్రెస్),16వ వార్డు వంకాయలపాటి నాగేశ్వరరావు (కాంగ్రెస్ కూటమి),17వ వార్డు ములకలపల్లి వినయ్ కుమార్ (కాంగ్రెస్ కూటమి),18వ వార్డు కోన ధనికుమార్ (కాంగ్రెస్),19వ వార్డు యన్నంశెట్టి అప్పారావు (బిఆర్ఎస్),20వ వార్డు బొల్లెద్దు విజయకుమారి (కాంగ్రెస్),21వ వార్డు రంగా రూప (కాంగ్రెస్), 22వ వార్డు ధార నాగరాజు (కాంగ్రెస్)మొత్తంగా 22 వార్డులలో 21 స్థానాలు కాంగ్రెస్ ఖాతాలో చేరడం ద్వారా మధిర మున్సిపాలిటీలో పార్టీ బలాన్ని మరింతగా చాటుకుంది.రాజకీయ వర్గాల్లో ఈ ఫలితాలు చర్చనీయాంశంగా మారాయి.